కథానిక:

ఉద్యోగం

శ్రీ మేరువు కోదండరాం

రజనీకాంతం పిడికిలికిచ్చాడు! పదిహేను రోజులు టైఫాయిడ్ జ్వరంతో కెబ్బలాడి, చివరికి నెగ్గి స్వస్థత చేకూర్చుకున్నాడు. రెండు వారాలుగా బాహ్య ప్రపంచంతో బంధాలు తెగిపోయిన్న రజని తిరిగి పరిచితములైన వీధుల్నీ, ప్రజల్నీ చూడగలిగాడు. ఇన్నాళ్ళు ఇంట్లో వున్న రజని ఒక్కసారిగా వెలుపలి లోకి వచ్చేసరికి లోకం చిమ్మచీకటిగా కనబడినా తమాయించుకొన్నాడు. ప్రక్కనే వున్న సెంట్రల్ లైబ్రరీకి దారి తీసాడు. జ్వరం రోజుల్లో న్యూస్ పేపర్లేవీ చూళ్ళేదు దానికి తోడుగా ఇంట్లో ఏమీ తోచలేదు అందుకని లైబ్రరీకి బయలు దేరాడు. వెళ్ళే ముందు వాళ్ళమ్మ కామాక్షి హెచ్చరించింది "ఒరేయ్! జాగ్రత్తగా నడువరా రజనీ! అసలే నీరసంగా వున్నావు పెద్దగా కష్టం చేసుకుంటూ వచ్చిన బస్సు కాలిపిన పడిపోయే స్థితిలో వున్నావ్! జాగ్రత్తగా నడువ్!" అన్నీ విని, నీరసంతో "ఊ" అన్నాడు రజని త్యంతరం లేక.

మెల్లగా నడుచుకుంటూ సెంట్రల్ లైబ్రరీ చేరుకున్నాడు. పైనున్న పుస్తకంలో సంతకంపెట్టి లోనికి ప్రవేశించాడు రజనీని చూడగానే పలుకరించాడు లైబ్రేరియన్. "ఏమోయ్ రజనీ! జ్వరంపోయిందా? పాపం చాలా చిక్కిపోయావు" జాలిని వ్యక్తపరిచాడు తమకున్న పూర్వపరిచయంతో.

రజనీ నీరసంగా నవ్వాడు.

లైబ్రేరియన్ తనపనిలో నిమగ్నుడైనాడు న సంభాషణ అంతటితో ముగించి

రజని కుర్చీలో కూలబడి అక్కడున్న పేపరు తీశాడు. హెడ్ లైన్సు చదువుతున్నాడు ఒక్కొక్కటే! వార్తలు కొత్తగా వున్నాయి! ఉంటవూమరి! పదిహేను రోజులు బాహ్యాప్రపంచంతో తన సంబంధం తెగిపోయింది. ఆ పదిహేను రోజులలో ప్రపంచంలో ఎంతో మార్పొచ్చింది. రోడ్ సీ ఉపద్రవం భూమి చుట్టూ ప్రతిక్షణం చేస్తుందట!...ఆ బాలచంద్రుని స్పష్టంగా చూసినట్లు వార్తలున్నాయి. తరువాత అదృష్టవిహీనుడు! ఆ పూరి మీదుగా "సాటిలైట్" ప్రయాణించగా చూడలేకపోయాడు. అనలు మానవులు ఉపగ్రహాన్ని తయారు చేసి జయాన్ని పొందడం అదే ప్రథమం! రజని ఆశ్చర్యానికి అంతులేకపోయింది. అప్రయత్నంగా నీరసంతో కష్టపడి తల పైకెత్తేడు; పొరబాటున ఉపగ్రహం ఆకాశంలో కన్పిస్తుందేమో నన్న ఆశతో. కాని తీరా చూస్తే ఆ జాబా దూలాలు కన్పించాయి ఇనుపదూలాలమీది అక్షరాలు కెక్కించాయి. తనున్నదొక చిన్నాటి భవనమని గుర్తుకు తెచ్చుకున్నాడు.

రజని స్థిగిపోయాడు.

ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు కొద్దిసేపట్లో వార్తలన్నీ పూర్తిచేశాడు సలక్షణంగా కాంటెడ్ కాలమ్ చూస్తున్నాడు. వార్తలయ్యాక వాంటెడ్ కాలమ్ మార్డ్రం రజనికి అలవాటు! పెద్ద పెద్ద అక్షరాలతో వేసి "రైల్వే సర్వీస్ కమిషన్" వారి ప్రకటన కన్పించింది తన కోసమే కన్నట్టుగా. రజనిముఖంవికసించింది. ఆతృతగా చూశాడు పూర్తిగా చదివాడు. మనస్సు కుదుటపడింది. హాయిగా పీల్చాడుగాలి! పేపర్లు మడిచి పారి చదివాడు. ముఖంలో చిరునవ్వు తాండవించింది. ఏమాత్రమూ జాగుచేయక కేబుళోంచి పెన్నుతీసి ఆవుపరమున్న ప్రతి విషయాన్ని వ్రాసుకున్నాడు వేరొక కాగితంపై. అతనిదృష్టిక్లోజింగు టేబుల్ పైన నిల్పాడు. ఒక్కసారిగా పాకు తిన్నట్లుగా కీలయ్యాడు. తను అప్లికేషను పంపడానికి ఇక రెండురోజులు మాత్రమే వ్యవధి. సంతోషంలో ఆ తారీఖు మర్చిపోయాడు. వెంటనే ఆ పేపరు ఎప్పటిదోనని చూచాడు. పదిహేను రోజుల క్రితంది!...అనా రజని ధైర్యాన్ని కోడలేదు. వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకో కూడదనుకున్నాడు.

రజని లైబ్రరీలో ఎక్కువ సేపు నిలవలేక పోయాడు. తిన్నగా ఇంటికి బయలు దేరాడు. ఆలని ఆనందానికి హద్దులేదు. ఆ పేపరులోని అంశాన్ని ఒక్కొక్కటే మననం చేసుకుంటున్నాడు. రైల్వేవారికి ఆఫీసు క్లిప్పుల్ అతిజరూరుగా కావాలట! వారు కోరిన నిబంధనలు కష్టంగా నే వున్నాయి. కాని వాటికి రజనీ మోగ్యుడు! రజని కాలేజీలో పట్టు వచ్చాడు. ఇంటర్వ్యూ పదిహేను రోజులలోగా పిలుస్తారట. "ఇంతకు ముందు రెండు సంవత్సరములు ఉద్యోగము చేసి వుండవలెను." ఏ! తను చేశాడు; రెండు సంవత్సరములు కాదు - మూడు సంవత్సరములు! న్యూనిసిపల్ ఆఫీసులో క్లర్కుగా! ఒక్క రిమార్కు లేకుండా మేనేజరుతో "సెబాష్" అనిపించుకున్నాడు...అటువంటి ఉద్యోగాన్ని వదులుకోవడం రజనికి కష్టంగానే వుంది. సొంత ఊళ్లో ఉద్యోగం. మంచిదిగూ! రేపు రైల్వేలో ఉద్యోగం ఐతే ఎక్కడ వుంచాలో తెలీదు. స్థిరత్వ మంటూ వుండదు. అంతా కొత్త! క్రొత్త క్రొత్తగా వుంటుంది. పోతే...రైల్వే ఉద్యోగాలు మంచివి! జీతంలోను, ఫ్రివిలేజ్లలోను పురోగమించాలికి అవకాశాలున్నాయి. ఇక్కడవైతే ఉమాస్తాగిరి నుండి దాటే తెరువేమీ కనిపించదు కాని రైల్వేలో అలాకాదు, ప్రమోషను మీద ప్రమోషను! ఉద్యోగంలో రాణించడానికి వీలుంది. అయినా, ఇప్పుడు తనెలాగూ ఓ ఉద్యోగి! ఒక్కరూపాయి ఇచ్చి అప్లికేషను ఫారమ్ కొని అప్లయిచేయడంలో నష్టమేమీ లేదు. పాతకన్న కొత్తకై ప్రయత్నాలు చేయడం మానవసహజం! మానవుడు సదా ఉత్కృష్టతనే వాంఛిస్తాడు...ఫర్వాలేదులే!" అనుకున్నాడు. ఇంతలో ఎదురుగా ఇష్వాకుల కాలంనాటి బస్సు డబడబ శబ్దం చేసుకుంటూ రజనిని దాటి వెళ్ళింది. ఆ అదురుకు రజని వెనకటి ముందు వెనుకలకు తూగి ప్రక్కనున్న గోడ నాధారంచేసుకొని బ్రతికి బైటపడ్డాడు. ఈ సంఘటనతో అతని ఆలోచనలకు అంత రాయం కల్గింది.

అసలే నీరసంతో వున్నాడేమో, ఆయాసంతో గొప్పగా ఓ విదు నిముషాలవరకు లేవలేకపోయాడు.

ఇంటికొచ్చే సరికి రజని తండ్రి రంగనాథంగారు బజారునుంచి కూరలు తెచ్చి కామాక్షికి ఇచ్చారు. అవిడ యిచ్చిన కాఫీ త్రాగి కుర్చీలో కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. రజని జ్వరం మాలాన రంగనాథం చాలా నష్టపోయాడు. నెల జీతం ఈ పదిహేను రోజులకే ఐపోయాయి. మిగతా పక్షం రోజులెట్లా గడవాలా? అన్న ఆలోచనలో మునిగి వున్నాడా కలెక్టరాఫీసు గుమస్తా. ఏమైనప్పటికి తనుమాత్రం అప్పుల్లో మునగడం ఖాయమనుకున్నాడు. రంగనాథం గారు అందరిలా కష్టాలకు వెటబడే మనిషి కాదు. కష్టాలను ధైర్యంతో ఎదుర్కొనే అచంచలుడు. అతని గంభీరవదనం అతని నిశ్చలతను స్ఫుటీకరిస్తుంది. తన కొడుకుని గ్రాడ్యుయేట్ గావించి పెద్ద పుద్యోగంలో చేయిద్దామనే ఆలోచనతో చదివించాడు ఇంటరు. కాని ఆర్థికమాంద్యానికి తట్టుకోలేక రజని చదువును చాలించాడు. రంగనాథం ఎంత కష్టపడినా రజనిని, చాలీచాలని జీతంతో జీవించే గుమాస్తాకంటె ఎక్కువ చేయలేక పోయాడు. నిరాశామిశ్రితమైన రంగనాథానికి బ్రతుకే దుర్భరంగాతోచింది ఇంట్లో పరిస్థితుల్ని అవగాహన చేసుకున్న రజనితండ్రి మాటను కాదనలేకపోయాడు. తండ్రిఎంతో కష్టంతో సంపాదించినమునిసిపల్ ఆఫీసులో గుమాస్తా వుద్యోగాన్ని చేస్తున్నాడు. ఆ దారిద్ర్యానికి తోడుగా ఈ ఉద్యోగం ఆడపిల్లలు ఇద్దరు. హైస్కూలు చదువుల్ని వెలిగిస్తున్న కుర్రాళ్ళు ఇద్దరు. ఆ కుటుంబ నిర్వహణభారం తనపైన కొంత వుందన్న భావంతో, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగంలో క్రమతు తగ్గ ఫలితంలేదని సెంట్రల్ గవర్నమెంట్లో ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నాడు.

"ఏమిరా రజనీ! ఎక్కడికి వెళ్ళావ్! డాక్టరు పైకి వెళ్లమన్నాడో తేడో అప్పుడే షికార్లు మొదలు పెట్టావు?" మందలించాడు రంగనాథం. కొడుకు ఆయాసపడడం గమనించక.

రజని ముఖంలో మార్పువచ్చింది మెల్లగా నీరసంగా నవ్వాడు అక్కడున్న తుంగచాపపై చతికిలబడ్డాడు. బడలికి తీర్చుకోసేగుకు. విశ్రాంతి తీరుకొని కొంతసేపయాక పిలిచాడు మెల్లగా "నాన్నగారూ!".

రంగనాథం ఆలోచనల్లోంచి తిరిగాడు, "ఆ" అంటూసాలోచనాపూర్వకంగా చూచాడు రజని దిగ్గున మెల్కొని.

రజని వెంటనే చెప్పలేకపోయాడు.

"మరేమో రైల్వే సర్వీస్ కమిషన్ వారు పత్రికలో ప్రకటన చేశారు. ఉద్యోగాలకు నేను అప్లికేషను పెట్టనా!" అంటూ తను రాసుకొచ్చిన కాగితాన్ని ఆయన చేతిలో పెట్టాడు రజని. రంగనాథంగారు అంతా పూర్తిగా చదివారు. రంగనాథంగారు రజనిని చేరుమాసి నవ్వాడు "అలాగే!... కాని ట్రైనింగ్ రెండుసంవత్సరాలేగా వుంది. పిన్నా, ఇప్పుడు ట్రేనింగుకు వెళ్ళి ఎవరు తెస్తారు అప్లికేషను?" ఆయన ప్రశ్నించారు.

"నేను వెళ్తాను!"

"నువ్వా?" ఆయన నవ్వాడు "అసలే ఆయాసపడ్తున్నావ్!... అన్నట్లు ఇవ్వాళ నువ్వుపనిలోకి వెళ్ళి పోవాలాయ! నీ సహోద్యోగి రామం చెప్పాడు. "ఇన్నాళ్ళు నువ్వు ఆ ప్రెసంట్ ఐనందుకుగాను మీ డిపార్టుమెంటుఇంనీరు నీపై రిపోర్టు చేస్తాట్ట"

"ఎదుకండీ! డాక్టరు సర్టిఫికేట్ వుదిగా!"

"ఐనా నీమీద ఆయన చాలా కోపంగా వున్నాట్ట"

"నేనేం తప్పనో తెలీదండీ నాన్నగారూ! నేను ఉద్యోగంలో చేసిన దగ్గర్నుంచి ఆయన అలా ప్రవర్తిస్తున్నాడు. ఎందుకో!"

రంగనాథంగారు మాట్లాడలేదు

వెంటనే పిలిచాడు కేండోవాణ్ణి "ఒరేయ్ గారీ!"

"వస్తున్నా నాన్నగారూ!" పరుగెత్తి వచ్చాడు గారి చేతిలో పాత్య పుస్తకం పట్టుకొని.

జేబులోంచి డబ్బులిచ్చి "వెంటనే స్టేషనుకి వెళ్ళి, ఒక రైల్వే సర్వీస్ కమిషన్ ఫారం ఒకటి తీసుకురా!... ఇంద! ప్రక్కనున్న సైకిలు షాపులో సైకిలు అద్దెకి తీసుకో!... మైనా పావుకుక్కలతో మ్మిది అయింది. పావుగంటలో వచ్చేయ్! ఆ ఫారమ్ పూర్తిచేసి మధ్యాహ్నం మెయిల్కి పంపించాలి. వేగంగా రావాలి తెల్సా!"

"అలాగే" నంటూ గారి పరుగెత్తాడు.

రజని మోము వికసించింది.

♦ ♦ ♦

రజని భోజనం చేసి అప్లికేషను పూర్తిచేసేసరికి పదికి పావుతక్కువ రంగనాథంగారు ఆఫీసుకు వెళ్ళిపోయారు, పిల్లలిద్దరు స్కూలువెళ్ళిపోయారు. పైకివెళ్లొస్తుందితినొక్కడే. వెంటనే డ్రస్సు వేసుకున్నాడు. మ్యునిసిపల్ ఆఫీసుకుబయలుదేరాడు.

ఆఫీసు, రజని ఇంటికి అట్టేదూరం లేదు. కాబట్టి వేగంగానే చేరుకున్నాడు. ఆ మ్యునిసిపల్ భవనాన్ని చూసి తృప్తిగా నిట్టూర్చాడు ఎన్నాళ్ళకు తిరిగి చూశానని. సముద్రపు గాలి చల్లగా వీచింది. మనస్సు ఆహ్లాదకరంగా వుంది ఆఫీసు దూరం ఇంకా తెరవలేదు. వారు వచ్చేసరికి పదకొండైనా అవాలి. అందులోనూ ఇంజనీరు సత్యనారాయణగారు వేంచేసే సరికి పన్నెండైనా అవాలి. రజని చింతించాడు తను అప్లికేషను పంపడం ఆలస్యమవుతుందని. ఆ అప్లికేషన్ని కవరులోపెట్టి స్టాంపుల్ని అంటించాడు. కాని గెజిటెడ్ ఆఫీసరు సంతకం లేనిదే లాభంలేదు. అందుచేత తన ఆఫీసరు సత్యనారాయణచే సంతకం పెట్టించాలనుకున్నాడు. గతికి కొంచెం ఆశాభంగమైంది.

భవనాన్ని ప్రవేశించేముందు ఒక ఆగామం వుంది. అదే తెల్పుతుంది ఆవూరి మునిసిపల్ పార్కులు ఎలావున్నాయో! పూలమొక్కలన్నీ ఎండిపోయాయి. దానికి ఎదమ ప్రక్కనున్న పొదుపులు ఆవరణలో కొందరు పాటకజనం చీట్లాడుతున్నారు. లోపల పెద్దమనుష్యులు! రజని సముద్రపు గాలుల చల్లదనాన్ని అనుభవిస్తూ పరవశంలో మునిగిపోయాడు.

రజనీకాంత్ మ్యునిసిపల్ ఆఫీసును ప్రవేశించే సరికి ప్యూన్లు, ఎటండర్లు చెదురుగా వున్నారు వ్యవహారాలకోసం వచ్చిన పురప్రజల సమూహం ఎక్కువవుతూంది. ఇంకా ఆఫీసర్లు రాలేదు. వారికోసం మిగుల ఆత్రుతతో నున్నారు పురప్రజలు.

రజని తిన్నగా తన సీట్లో కూర్చున్నాడు. అప్పటికే రామం వచ్చివున్నాడు. రామం పలుకరించాడు "బాగుందా!"

రజని నవ్వాడు "బాగా నేవున్నాడ."

"నువ్వు ఆఫీసుకు వచ్చి రోజులు రాకపోవడంచూసి మీ ఇంటికొచ్చానోయ్! అప్పుడు నువ్వు తెలివి తప్పివున్నావు. మీ ఫాదర్ నీకు లీవు కోసం లెటర్ పంపించారట ఇంజనీరుకు. కాని ఆయన అందలేదని రిపోర్టు చేశాడు. కెండ్రోజుల క్రితం వచ్చాను. అప్పుడు మీ నాన్నగారితో చెప్పాను,...నీకుచెప్పారా?"

"చెప్పాడు!" అన్నాడు రజని నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ.

రామం మాటాడలేదు.

కొంతసేపు పోయాక "నిన్న... కమీషనరుగారిచే మన ఇంజనీరు ఒక సర్క్యులర్ తయారుచేయించారు. ఇవ్వాళ చెప్తారు... అది..."

"అది...?" ప్రశ్నించాడు రజని.

"అది... నిన్ను ఉద్యోగంనుంచి బర్తరఫ్ చేశారని ప్యూను లక్ష్మయ్య చెప్పాడు. అవునో... కాదో...!"

రజని దిగ్భ్రాంతుడైనాడు. కొన్ని క్షణాలవరకూ మాట్లాడలేక పోయాడు.

"ఆయనకు నువ్వంటే కోపం ఎందుకో తెలీదు?... ఈ మధ్య మీ వార్డు కౌన్సిలరు ఆయన సక్రమంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం లేదని ఆయన లోటుబాట్లను బహిరంగపరచి అతన్ని తక్షణం మార్పించాలని కోరారట...! వాటిని పబ్లిక్యులర్స్ అన్నీ నువ్వే చెప్పావని ఆయన అనుమానం!"

రజని హోరున ఘోషించే సముద్రంకేసి చూస్తూ వుండిపోయాడు ఒడ్డు చేరుకోడానికి వృథాప్రయత్నాలను చేస్తున్న తెరటాలతో పోల్చుకున్నాడు తనను హేళన చేశాడానికి తగిన స్థలంలేక స్టీమర్లు సముద్రంలో లంగరువేసుకు వున్నాయి. రజనికి తనపరిస్థితి అంతా ఇంద్రజాలంలా కన్పించింది. ఆఫీసరు వస్తే తన విషయం పూర్తిగా తెలుస్తుందనుకున్నాడు.

ఒక అరగంటలో ఆఫీసు అంతా పనిచేస్తుంది. ఇంకా ఆఫీసరు రాలేదు. క్రిందనున్న బిల్లుకలెక్టర్ల రణగొణధ్వని మేడమీదిదాకా వినిపిస్తోంది. రజనికి అది కొంచెం బాధ కల్గించింది. ఎందుకంటే ఆ కోలాహలం చూసిన వారు దాన్ని బజారనుకుంటారేగాని ఆఫీసు అని అనుకోరు. రజని తుష్ణీభూతంలో ఆలోచనలు తప్పగా వచ్చి అతన్ని బాధపెడుతున్నాయి. అప్పుడప్పుడు సముద్రం మీదినుంచి వచ్చే చల్లగాలులు కొంచెం ఉపశమనం గావించేవి.

కాలం జరుగుతోంది.

ప్రక్కనున్న రామం రజనితో మెల్లిగా చెప్పాడు "లేవ్వోయ్!" రజని లేచాడు.

"రమచ్చారమరో మ!" విస్మితంగా నవ్వాడు ఆఫీసరు. అది విషమనవ్వు! సమనించాడు రజని. ఆ ఆఫీసరు తిన్నగా తన రూంలోకి వెళ్ళిపోయాడు. తలుపులు మూసుకొన్నాయి. రజని అటు వేపే చూస్తున్నాడు తోటి గుమస్తాలు రజనికేసి గుడ్లప్పగించి చూస్తున్నారు, అక్కడ జరిగేదేమిటో వాళ్ళకు తెలుసు!

రజని ఉద్యోగం బర్తరఫ్!

కారణం ఏమిటో ఎవ్వరికీ తెలీదు. ఆఫీసు వర్కులో పొరబాటు చేసిన రజని బర్తరఫ్ అంటే వాళ్ళకు విచారంగా వుంది.

ఇంజనీరు X దిలోంచి బెల్లు మ్రోగింది

వెంటనే ప్యూను పరుగెత్తాడు.

కొంతసేపు పోయాక బయటకు వచ్చాడు.

"మిమ్మల్ని పిలుస్తున్నారండి!" పిలిచాడు. రజని చెవరిన మనస్సుతో ఆఫీసరుగారి Xదిలోకి వెళ్ళాడు.

వెళ్తూనే అన్నాడు "పిలిచారట!"

"ఆఁ" అన్నాడు అధికార స్వరంతో "ఈనోటీసు చూడు!"

రజని బల్లమీద నోటీసుచూశాడు అక్షరాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. క్రింద కమీషనరుగారి సంతకం, మేనేజరు సంతకం వున్నాయి.

ఇంజనీరు సత్యనారాయణ అంటూనే వున్నాడు. "చాలా నీరసంగా వున్నావ్! రెస్టుతీసుకో!... కూర్చుండి! ఎక్కడి ఎలా ప్రవర్తించాలో నేర్చుకో! మామతో చెలగాటం పనికాదు!"

రజని నోటీసులోని మేటరు చదివాడు. మెల్లగా గొణిగాడు "సరిగా ఆఫీసు వర్కు చేయనందున, ఆఫీసుకు లేటుగా వస్తున్నందున ఇంజనీరింగు డిపార్టుమెంటులో పనిచేస్తున్న రజనీకాంతం ఉద్యోగంనుండి బర్తరఫ్ చేయబడినాడు" క్రింద నున్న సంతకాలు కొట్టొచ్చినట్టు కన్పించాయి.

రజని గాలికి అల్లాడుతున్న బతలా వడిపోయాడు కలలోనూ అనుకోలేదు! తనకేంటేపాడు? ఎందుకంత కోపం? అధికారులు దురహంకారం! చేతిలోని కవరు జారిపోయింది.

"ఏమిటబని?" ప్రశ్నించాడు. ఆఫీసరు.

రజని మాటాడలేదు చివరికి అన్నాడు అతి కష్టంమీద "రైల్వే సర్వీస్ కమిషనుకు జాబు కోసం అప్లయి చేస్తున్నాను...మీ సంతకం కావాలి!"

ఇంజనీరు ఒక్కపెట్టున నవ్వాడు. ఆ నవ్వు హేలంతో ప్రతిధ్వనించింది. "గటవుట్!"

గోడగడియారం ఒకగంట వంగుని కొట్టింది.

రజని చూశాడు! ఒంటిగంట! టైం ఐపోయింది. పోస్టు వాళ్ళింకా లెటర్సు తీసుకోలేదు. పంపించాల్సిన గడువుయి పోయింది. రజనికి ఆవేశం ముంచుకొచ్చింది. మెల్లిగా వంగిక్రింద పడ్డ లెటరు తీసుకున్నాడు రజని నిరాశాపూరిత దృష్టులు ప్రసరించాడు దానిపై. మెల్లిగా తలపై కెత్తాడు.

అగ్నిహరించే కళ్ళతో చూశాడు రజని ఆఫీసరును. అతడు వికృతంగా నవ్వుతున్నాడు. రజని అతడూ నాన్ని భరించలేక పోయాడు. నిస్సహాయుడైన రజని అక్కడి క్షణం నిలవలేక పోయాడు. దుడుకుగా అక్కణ్ణించి వెళ్ళిపోయాడు లేనిబలం తెచ్చుకొని. ఆఫీసును దాటాడు. గుమస్తాలందరూ ఆశ్చర్యంతో అతని వేపు చూస్తున్నారు.

సముద్రం మీద గాలి తెర రజనిని మేడమీద ఆగేటట్టు చేసింది. అతని కళ్ళముందు ఇంటి దారిద్ర్యం తాండవించింది. వెళ్ళాలని వెళ్లలేక్లిద్దరూ నిరాశతో కన్పించారు.

రజనిని చేతిలోని కవరు వెక్కిరిస్తోంది.

కోపంతో కసితీరా ఆ అప్లికేషన్ని ముక్కలు ముక్కలుగా చేశాడు. నిరాశతో మెట్లుదిగి గృహోన్ముఖుడైనాడు.

అపశృతులు

జీవిత మొకజలపాతంవలె
ప్రవహిస్తున్నదిగాని
జడపదార్థమై హృదయం
స్తంభిస్తున్నది జేమిటి!
ఉదయిని వాతెరపై అరుణిమ
కెంపులు వారెనుగాని
గాఢతమోమయి నిశీధి
ఛాయలు పోవెందువలన?
వసంతాలు వెల్లివిరియ
తరువులు పుష్పించెగాని
గతహేమంతపు చిహ్నా
లింకా మిగిలిన వెందుకు?
కలలుకొన్ని రూపమొంది
ప్రత్యేక్షమ్మయ్యెగాని
తనువుల తొలిచే జలగలు
నశించ లేదెందువలన?
చేయిచాచి నవజీవన
సుధాభాండమందుకున్న
జనులందరు
ఘనులె కాని
యిరులమురిగి మురిగి చచ్చు
జడహృదయుల వారేమిటి?
స్ఫుత్తిక్కుల శకలినిచేర్చు
మానవుని స్తుతించదగును
కాని - యుద్ధ సన్నద్ధుల
ఛిద్రాలోచన లేమిటి?
సొగసుగుప్పుచూ తీగెలు
సాగిన నాగరికతలో
శాంతిస్వర్గసీమను
స్థిరపర్చుట శుభప్రదానుగాని
విజఘాంసను పురికొల్పెడి
దైత్యులచేతలి వేమిటి?

—కొ ము ది.

చిలకలూరిపేటను మున్సిపాలిటీగా మార్చాలని విజ్ఞప్తి

పుళుపోత్తమపట్నం, జూలై 2

పుళుపోత్తమపట్నాన్ని చిలకలూరిపేటలో కలిపి, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ శ్రీబత్తిసేని సిద్ధయ్య, మరి నల్లూరు తుంటల కాంగ్రెసు సభ్యులు ప్రకటన చేశారు.

విశాలాంధ్ర

ద్వితీయపంచవర్షప్రణాళికపరిస్థితి గడ్డుగా ఉన్నమాట నిజమే

ప్రణాళిక విజయంపొందాలంటే పార్టీల, ప్రజాసంస్థల ధోరణిలో మార్పు అవసరం

కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌కు "న్యూఏజ్" పత్రిక ఇటీవల కొన్ని ప్రశ్నలను పంపింది. వాటికి నంబూద్రిపాద్ ఇచ్చిన సమాధానాలను ప్రశ్నలతోటు ప్రకటించుతున్నాం. రెండవ పంచవర్ష ప్రణాళికలో కేరళరాష్ట్రానికి సంబంధించి ముఖ్యంగా ఈప్రశ్నలు జావాబులూఉన్నాయి.

ప్రశ్న: జాతీయాభివృద్ధి సమితి ఇటీ వల సమావేశమై రెండవ పంచవర్ష ప్రణాళిక కెండేళ్ల అభివృద్ధిని సమీక్షచేసి, మిగతా మూడు సంవత్సరాల పథకాన్ని మార్చవేయాలని సూచించింది ఈసమితి సమా వనపై మీ రేమైనా వ్యాఖ్యచేస్తారా?

జవాబు: జాతీయాభివృద్ధి సమితి తమ సమావేశంలో చర్చించిన ప్రధాన పత్రంలోనే ప్రజల సొత్తైనంటి జాతీయాభివృద్ధి సమితి సమావేశం జరిగిన కొన్నాళ్ళకు, పార్లమెంటులో ఈ పత్రం బహిర్గతమయింది దాని నుంచి అంశాలను తీసుకొని సుదీర్ఘంగా పత్రికలు ప్రకటించాయి.

ఈ పత్రాన్ని అధ్యయనంచేసిన ప్రతివాడికీ పరిస్థితి చాలా గడ్డుగా వుందని వెంటనే స్ఫురించుతుంది. ప్రణాళికను "కత్తిరించా"లనే మాట మొట్ట మొదటి సారిగా అదేతే పెత్తింది.

అయితే ఈ "కత్తిరింపు" "విపరీత మారకపు ఇబ్బందుల"వలన కాదనీ, దేశంలో ఆర్థిక వనరులు లభ్యం కానందున అనీ అంటున్నారు.

అసమగ్ర సమీక్ష

కాని ఈ సమీక్ష అసమగ్రంగా వుంది. ఇంతేగాదు. కొంత ఆత్మసంతృప్తితోకూడా కూడుకొని వుంది. అసలు అనుకున్న కనిష్ట లక్ష్యాల పని మొత్తం మొదటి రెండేళ్ళలో ఎంతవరకు పూర్తి అయింది. మిగతా మూడేళ్లలో ఎలా పూర్తి చేయబడుతుంది? ఈ అంశాలను పై పత్రం విశదీకరించడంలేదు. (పత్రంలో ఇచ్చిన లెక్కలు మొదటి ప్రణాళికలోని, ఆతర్వాత మార్పు చేయాలని సూచించబడిన ద్రవ్యవనరులను గూర్చి మాత్రమే తెలియజేస్తున్నాయి)

జీతంలోపలా, వెలుపలా కూడా ధరలు పెరిగినంతున, మొదట ఊహించిన కనిష్ట లక్ష్యాల పని మొత్తాలను సాధించాలంటే ఎక్కువ ఆర్థిక మొత్తాలు కావాలనేది మనకందరికీ తెలిసినదే.

కనిష్ట లక్ష్యాల పని మొత్తాన్ని సాధించడంలో ఎంతవరకు మనకు బడ్జెటా, ప్లానింగ్ కమిషన్ నిర్దేశించిందో అంచనా వేయకపోవడం విచారకరం. ఆర్థికవ్యయం 4500 కోట్ల రూపాయలను మీరినప్పటికి కూడా, కనిష్టలక్ష్యాల పని మొత్తంలో కనీసం 100 కి 15 నుండి 20 వరకైనా తగ్గిపోతుంది.

అలాంటి పరిస్థితులలో నే, 4500 కోట్లరూపాయలకంటె ఎక్కువ ద్రవ్యాన్ని కేటాయించడం అసాధ్యమని కమిషన్ భావించింది. ఈ 4500 కోట్ల రూపాయలకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేయాలి. అదనపు ధనాన్ని సంపాదించడానికి ఎక్కువ పన్నులు, ఎక్కువ బుకాలు కేటరించడం, వ్యయాన్ని తగ్గించుకోడం మొదలైన పనులు జరుగాలి. ఇదంతా చేయాలంటే మొదటఅనుకొన్నదానికంటే, 240 కోట్ల రూపాయలను ప్రోగు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి పెద్ద ప్రయత్నాలు చేస్తాయో లేదో చూడవలసివుంది. అలా చేయకపోతే, ద్రవ్య కేటాయింపులు ఇంకా తగ్గించవలసి వస్తుంది.

ఇది చాలా తీవ్ర పరిస్థితులని త్వం మాకిచ్చింది. అఖిలభారత ప్రత్యేక కేటాయింపులలో మాకు చాలాపెద్ద వంతు మారు రావాలి. సుమారు 200 కోట్ల రూపాయలు రావాలని అందనా వేయబడింది.

మేము పదవని స్వీకరించిన తర్వాత జాతీయ అభివృద్ధి సమితి ప్రథమ సమావేశంలోనే (అప్పటికే ప్రణాళికచుట్టుకు లేర్పడ్డాయనిస్పష్టమైంది.) కేంద్ర ప్రభుత్వాన్ని అంతి పెద్దమొత్తం కోరడం వాస్తవ దూరమవుతుందని స్పష్టమయింది. అందుచేత కనీసం 125 కోట్ల రూపాయిలయినా మాకు కేటాయించాలని ప్లానింగ్ కమిషన్‌కు ఒక విజ్ఞప్తినిసమర్పించాం.

మరింత కోతవలన కలిగే అపాయం

మా రాష్ట్రానికి కేటాయించిన డబ్బుకంటె ఎక్కువ మొత్తాన్ని ఇవ్వడం కష్టమని చెప్పారు. అయితే వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో ఉత్పత్తిని పెంచడానికి మేము చేసే నిర్దిష్ట పథకాల విషయంలోను, సహకారసంఘాలను క్రమబద్ధంగా సంఘటిత పరచే విషయంలోను, ఆలోచించగలమని, ప్లానింగ్ కమిషన్ తెలియజేసింది.

అలాంటి పథకాలను మేము సమర్పించుతున్నాం. అలాంటి వాటిలో కొన్నిటిని మంజూరు చేశారు. కాని ప్రత్యేక ప్రణాళికలకు అదనంగా కేటాయించిన మొత్తాలన్నీ ఇపుడు అఖిలభారత ప్రణాళికలో ఇమిడిపోవాలంటున్నారు. కేంద్రానికీ, రాష్ట్రాలకూ నిర్ణయించిన 4500 కోట్ల రూపాయలకు మించిపోవడం సాధ్యం కాదన్నారు. ప్రతివాడూ బ్రహ్మాండమైన ప్రయత్నంచేస్తే తప్ప అలాంటిది సాధ్యంకాదన్నారు. ఈ పరిస్థితులలో, 87 కోట్ల రూపాయలు కూడా మారాష్ట్రానికి ఊడడం కష్టమవుతుంది. ఈ మొత్తం కూడా తగ్గించబడే ప్రమాదంవుంది.

మాభయానికి ఆధారంవుంది

కొంతకాలం క్రితం అలాంటి పరిస్థితి కాగలదని నేను భయపడ్డాను. జాతీయ అభివృద్ధి సమితి స్థాయి సంఘ సమావేశం గత సంవత్సరం సెప్టెంబర్‌లో జరిగింది. "కీలకం" కాని ప్రణాళికలకు రెండవస్థానం ఇస్తామని ఆ సమావేశంలో స్పష్టీకరించ బడింది. "కీలకం" అంటే, ఉక్కు, బొగ్గు, రవాణా, హైమాడంటికీ అవసరమైన విద్యుచ్ఛక్తి - అని నిర్వచింప బడింది.

మా రాష్ట్రం పథకాలు దాదాపు మొత్తాలను కూడా మీరుతు ఉపయోగించుకోక పోయారని మీ ప్రభుత్వంపై ఒక ఆరోపణవుంది. దానిని మీదృష్టికి తెస్తున్నాను. ఏప్రిల్‌లో కన్నుమూసిన కాంగ్రెస్ రాజకీయ సమావేశంలో ఒక రాజకీయ తీర్మానం చేయబడింది. అందులో మీమంత్రివర్గం 1957-58 లో ఖర్చుపెట్టేటి ప్రణాళిక కేటాయించిన పద్దులో సగం మాత్రమేనని ఆరోపించబడింది. ఈ విషయమై మీ కేమంటారు?

జవాబు: మా ప్రభుత్వంపై మన కాంగ్రెసు మిత్రులు బాధ్యతారహితంగా చేస్తున్న ప్రకటనలకు

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్

ప్రణాళిక కోతపెట్టడం కేరళకు పెద్దదెబ్బ

ప్రశ్న: ప్రణాళికలోని కోత కేరళకు ఎలా అన్యాయంచేయగలదు?

జవాబు: మా రాష్ట్రం అవసరాలకు పైతం చాలా తక్కువగావున్న కేరళ ప్రణాళికకు ఈ కోత పెద్దదెబ్బ.

మేము గత సంవత్సరం పదవిని స్వీకరించినపుడు మాకు 87 కోట్ల రూపాయల ప్రణాళిక, గత ప్రభుత్వాలు మాకిచ్చిన ఏళాళ క్రిందకు రావు నుకక, మా రాష్ట్ర ప్రణాళిక తీవ్రంగా కోతకోయబడే ప్రమాదం వుందని నేను